


ములుగులో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి భారీగా తరలిచ్చిన కార్యకర్తలు, మహిళలు



గులాబీ కండువాలు కప్పి కాంగ్రెస్ నేతలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

# కాంగ్రెస్‌ను నమ్మితే బతుకులు ఆగం

- కాంగ్రెస్ గ్యారంటీలు మోసపూరితం
- సీఎం కేసీఆర్‌ను మరువొద్దు
- బీఆర్ఎస్‌కు ఓటేస్తే తెలంగాణ పునర్నిర్మాణం
- పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం
- ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలి
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి
- ములుగు మండలంలో జోరుగా రోడ్‌షో
- భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు, మహిళలు

ములుగు, నవంబర్ 16 : కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మవద్దని, అన్ని వర్గాల సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న కేసీఆర్‌ను మరువద్దని, మూడోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మండల ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ పేర్యాల రవీందర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని బండమైలారం, కొత్తూరు, బండతిమ్మాపూర్, కొక్కొండ, సింగన్నగూడ, బస్వాపూర్, శ్రీరాంపూర్, నర్సాపూర్, అచ్చాయపల్లి, దాసర్లపల్లి, మామిడ్యాల, భైలంపూర్, చిన్నతిమ్మాపూర్ గ్రామాల్లో ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, ఎంపీపీ పెద్దబాల్ లావణ్యాఅంజన్‌గౌడ్, జడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మా అర్జున్‌గౌడ్, మండల నాయకులతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న కేసీఆర్‌కు కానుకగా గజ్వేల్ నియోజకవర్గం నుంచి లక్ష ఓట్ల మెజార్టీని అందించాలని కోరారు. సమైక్య పాలనలో ఎలాంటి అభివృద్ధికి నోచుకుని తెలంగాణ నేడు సీఎం కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. పదేండ్లు బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అన్నివర్గాల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామాలు అన్నిరంగాల్లోఅభివృద్ధి సాధించాయన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి పెద్దకొడుకులా అండగా నిలిచారన్నారు. ప్రతిపక్షాల మోసపూరిత వాగ్దానాలను ఎవరూ నమ్మవద్దని సూచించారు. బీడు భూములను పచ్చని మాగాణిగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనంతరం కొండపోచమ్మ ముంపు గ్రామం మామిడ్యాలకు చెందిన ముదిరాజ్ సంఘం నేతుల తమ పూర్తి మద్దతు బీఆర్ఎస్‌కే అంటూ ఏకగ్రీవ తీర్మానాన్ని చేసి ఏఎంసీ ఉపాధ్యక్షుడు కూడూరి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి అందజేశారు.

కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు గణేశ్‌గుప్తా, లింగారెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నేతల చేరికలు

మండలంలోని గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు మండల ఎన్నికల ఇన్‌చార్జి రవీందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా ఆధ్వర్యంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# బీజేపీ, కాంగ్రెస్ నేతలకు మానవత్వం లేదు



లక్ష్మీనగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, కొత్త పృథ్వీకృష్ణారెడ్డి

- దవాఖానలో ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డిపై విమర్శలు చేస్తారా..
- సంక్షేమ పథకాలు అందకుండా బీజేపీ నేతల కుట్రలు
- కాంగ్రెస్ వస్తే 3గంటల కరెంట్ సరఫరా
- కేసీఆరే హ్యాట్రిక్ సీఎం
- మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్
- మిరుదొడ్డి మండలంలో ఎన్నికల ప్రచారం
- పాల్గొన్న కొత్త పృథ్వీకృష్ణారెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 16 : రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందాలంటే కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ అన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు కొత్త పృథ్వీ కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు బొంపల్లి మనోహర్‌రావుతో కలిసి గురువారం మిరుదొడ్డితోపాటు కాసులాబాద్, లక్ష్మీనగర్, ఆరెపల్లి, ధర్మారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దవాఖానలో చికిత్స పొందుతుంటే ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు విమర్శలు చేయడం మంచిపద్ధతి కాదని సూచించారు. చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మీ నాన్న ముత్యంరెడ్డి ప్రజల సొమ్మతో రైతు భవనం నిర్మిస్తే, కాంగ్రెస్ కార్యాలయంగా మార్చావని మండిపడ్డారు. ఎన్నికలు పూర్తి కాగానే రైతుభవనాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందన్నారు. మాజీ మంత్రి ముత్యంరెడ్డి క్యాన్సర్‌తో బాధ పడుతుంటే సీఎం కేసీఆర్ రూ1.20కోట్లతో అమెరికాలో చికత్స చేయించారని, సీఎం కేసీఆర్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని హెచ్చరించారు.

**కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించండి**

కొత్త ప్రభాకర్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మీకు సేవ చేస్తాడని కుమాకురుడు కొత్త పృథ్వీకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాకముందు గ్రామాల్లో మూడు గంటల కరెంటుతో రైతులు వ్యవసాయ చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. సీఎం కేసీఆర్ కృషితో నేడు రాష్ట్రంలో 24గంటలు నాణ్యమైన కరెంట్ అందుతున్నదని తెలిపారు. దుబ్బాక ఉపఎన్నికల్లో మాయమాటలు చెప్పి గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు అభివృద్ధి పనులు చేయలేదన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్‌డ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు, జడ్పీటీసీ సూకురి లక్ష్మీలింగం, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, సర్పంచులు రంగమైన రాములు, పిట్ల సత్యనారాయణ, గూళ్ల పుష్ప బాగులు, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి, ఎంపీటీసీలు సుతారి నర్సింహులు, ధర్మారం లక్ష్మీ మల్లయ్య, చెప్యాల శ్రీనివాస్, కీసరి రాజవ్వ, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కమలాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ అహ్మద్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు సత్తయ్య, రైతువిభాగం మండల అధ్యక్షుడు తీపిరెడ్డి దుర్గారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు ప్రమీల స్వామి, స్వామి, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో ప్రచారానికి భారీగా హాజరైన జనం





మల్లికార్జున్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

# గులాబీ గూటికి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి

హుస్నాబాద్, నవంబర్ 16 : వైఎస్ఆర్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అయిలేని మల్లికార్జున్‌రెడ్డి గులాబీ గూటికి చేరారు. గురువారం రాత్రి హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్ఆర్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పదవికి రాజీనాయా చేసి బీఆర్ఎస్‌లో సుమారు 650 మంది కార్యకర్తలు, కార్మికులతో కలిసి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లికార్జున్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్‌లో చేరడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. ఆయనకు పార్టీ తగిన గుర్తింపునిస్తున్నదన్నారు. మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో చేరడం సొంతింటికి వచ్చినట్లు అనిపిస్తున్నదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఎన్ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బీలూ నాయక్, తిరుపతిరెడ్డి, బండి పుష్ప, మామిడి అంజయ్య, నర్సింహరెడ్డి పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

# 'కాంగ్రెస్ చేసిందేంది' పుస్తకావిష్కరణ

ములుగు, నవంబర్ 16 : తెలంగాణను ధ్వంసం చేసింది కాంగ్రెస్సేనని, సీఎం కేసీఆర్ తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని భైలంపూర్‌లో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ రచించిన 'కాంగ్రెస్ చేసిందేంది' పుస్తకాన్ని మండల ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ పేర్యాల రవీందర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. పుస్తకావిష్కరణలో బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.